క్లుప్తంగా

చేవెళ్ల ఆర్డీఓను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: చేవెళ్ల ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన సాయిరాంను చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో ఆయనను కలిసిన కాంగ్రెస్ నాయకులు ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఆర్డీఓను కలిసిన వారిలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ యాదయ్య, మండల పార్టీ కార్యదర్శి నర్సింలు, గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

హామీల అమలులో విఫలం

చేవెళ్ల: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అసమర్థత వల్లే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగలేదని డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని విమర్శించారు. నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనకబడి పోయిందన్నారు. గ్రామాల్లో రోడ్లు సరిగా లేవని తెలిపారు. ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేశాలన్నారు. లేకుంటే ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, నాయకులు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడండి

సర్పంచ్ శ్రీనివాస్

శంకర్‌పల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని గోపులారం సర్పంచ్ పొడువు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటుకోవాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవాలని చెప్పారు. చెట్ల నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలి వలన వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటమే కాకుండా.. వాతావరణ కాలుష్యం కాకుండా నివారించవచ్చన్నారు. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోలేమని, కానీ ఒక చెట్టు ద్వారా ఎంతో స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవచ్చని పేర్కొన్నారు.



మొయినాబాద్ రూరల్: కనకమామిడి - చాకలిగూడ వెళ్లే రహదారి దుస్థితి



గుంతలయంగా మిర్జాగూడ-ఇంద్రారెడ్డి నగర్ రోడ్డు

ప్రయాణం.. నరకప్రాయం

మండలంలోని పలు గ్రామాల రోడ్లు ఛిద్రమై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చాలా రోడ్లు అధ్వానంగా మారాయి. పెద్దపెద్ద గుంతల కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నామని, ప్రయాణం సాఫీగా సాగడం లేదని వాహనచోదకులు తెలిపారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు మరింత దెబ్బతిన్నాయని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. – సాక్షి నెట్‌వర్క్



చేవెళ్ల: కంకర తేలి గుంతలు ఏర్పడిన ముడిమ్యాల రోడ్డు



మొయినాబాద్ రూరల్: కేతిరెడ్డిపల్లి నుంచి నక్కలపల్లి వెళ్లే రహదారి పరిస్థితి



చేవెళ్ల: దెబ్బతిన్న కమ్మెట గ్రామ బీటీ రోడ్డు



షాబాద్: ఎర్రోనిగూడ రోడ్డు దుస్థితి



షాబాద్: బొబ్బిల్లిగామ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ఉద్యమకారులను గుర్తించాలి: కోదండరాం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కోదండరాం

మొయినాబాద్: తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఈ నెల 30న చేవెళ్లలో నిర్వహించనున్న ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులంతా సదస్సుకు హాజరై విజయవంతం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు ఆంజనేయులు, మహేశ్వర్‌రెడ్డి, బేగరి రాజు, రమేష్ తదితరులున్నారు.

ఆలయంలో పూజలు

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. పల్లకిసేవ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, నందీశ్వర్ పాల్గొన్నారు. పద్మారం గ్రామానికి చెందిన భజన బృందం సభ్యులు ఆలపించిన పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం కిషన్‌నగర్ గ్రామానికి చెందిన శంకరయ్య యాదవ్, శశికళ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, వసంతరావు, రఘుగౌడ్, రమేష్, లక్ష్మయ్య, రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ కృషి

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కేశంపేట: ముస్లింల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు. మండలంలోని బైర్కాన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు మైనార్టీలు అంజయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం యువతుల పెళ్లికి షాదీముభారక్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైర్కాన్‌పల్లి గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, వెంకటయ్య, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన ముస్లింలతో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కార్మిక సమస్యలు ప్రభుత్వానికి పట్టవా ?

మొయినాబాద్ రూరల్: పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన చేశారు. అనంతరం దేవేందర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ప్రాణాలను తెగించి పనిచేస్తున్నారని కొనియాడారు. మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలివ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కార్మికులు సుధాకర్, కృష్ణ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన డీసీహెచ్‌ఎస్

చేవెళ్ల: ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించి ఆసుపత్రి పనితీరును మెరుగుపర్చాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ వరదాచారి అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని శనివారం ఆయన సందర్శించారు. ఇటీవల చేవెళ్ల ఆసుపత్రి పనితీరు బాగాలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే వరదాచారి ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఉన్న బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ సోమశేఖర్‌రెడ్డిని తొలగించి.. ఆయన స్థానంలో డాక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డిని నియమించినట్లు తెలిపారు. ప్రతి రోజు ఓపీలో వైద్యులు అందరూ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఓటర్లకు అనుకూలంగా ఉండాలి

ఆర్‌డీఓ వెంకట మాధవరావు

కొందుర్గు: షాద్‌నగర్ ఆర్‌డీఓ వెంకట మాధవరావు శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్, వీరన్నపేట, చౌదరిగూడ తదితర గ్రామాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి ఓటరు నమోదు దరఖాస్తుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు, చేర్పులు, మార్పులకు సంబంధించిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలన్నారు. గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఓటర్లకు అనుకూలంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రమేష్‌కుమార్, విజయ్‌కుమార్, డీటి కృష్ణయ్య పాల్గొన్నారు.



కొందుర్గు: చౌదరిగూడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డీఓ

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

షాద్‌నగర్ రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దారు గోపాల్ సూచించారు. శనివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో తహసీల్దారు ఆధ్వర్యంలో ఓటరు జాబితా సవరణపై బూత్ లెవల్ ఆఫీసర్(బీఎల్‌ఓ)లకు సూచలనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఓటరు సవరణ ప్రక్రియ ప్రారంభమైందని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని పేర్కొన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి ఓటరు జాబితాను సర్వే చేయాలని సూచించారు. చనిపోయిన వారి ఓట్లు, దొంగ ఓట్లను తొలగిస్తామని చెప్పారు. పట్టణ కేంద్రంలో 41 మంది బూత్ లెవల్ ఆఫీసర్స్ ఉండగా.. మండల పరిధిలో 98 మంది బూత్ లెవల్ ఆఫీసర్స్ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఆనంద్, ఆర్‌ఐలు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సమస్యలు పరిష్కరించండి

మొయినాబాద్: మొయినాబాద్‌లోని శంకర్‌పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంఆర్‌పీఎస్ చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం గురుకుల పాఠశాలను ఎంఆర్‌పీఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు భానుప్రసాద్, మహేందర్, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

సమస్యలపై ప్రశ్నిస్తే బెదిరిస్తారా?

షాద్‌నగర్ రూరల్: గిరిజన తండాలలో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులను బెదిరిస్తారా అని గిరిజన సంఘం నాయకులు ప్రశ్నించారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... తండాలలో సమస్యలపై బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన శ్రీనునాయక్, గోపాల్‌నాయక్‌ను టార్గెట్‌గా చేసుకొని బీఆర్‌ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తండాలను గ్రామపంచాయితీలుగా చేశారని, కానీ జీపీ భవనాలను నిర్మించే ఆలోచన ప్రభుత్వానికి లేదని విమర్శించారు. జీపీలకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలను, జెండాలను పక్కన పెట్టి తండాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజునాయక్, రూప్లునాయక్, గోపాల్‌నాయక్, శ్రీనునాయక్, చెక్రునాయక్, సుక్యానాయక్, రాందాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మహిళలకు రక్షణ లేదు



చేవెళ్ల: నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

చేవెళ్ల: దేశంలో స్త్రీలకు రక్షణ లేకుండా పోతోందని, పాలకులు పట్టించుకోవడం లేదని మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మంజుల ఆరోపించారు. చేవెళ్ల మండల కేంద్రంలో శనివారం హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోందన్నా రు. మహిళలను నగ్నంగా ఊరేగించే స్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అక్కడ రెండు జాతుల మ ధ్య ఘర్షణలతో అట్టుడుగుతుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మణిపూర్ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సరిహద్దుల్లో కాపాలా కాసిన ఆర్మీ జవాన్ భార్యకే రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ, స్వరూప, జయమ్మ, సుగుణమ్మ, లలిత, అనసూయ, లక్ష్మీ, వినోద, యాదమ్మ, సంపూర్ణ, భారతి, సీపీఐ జిల్లా కార్యదర్శి రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

ఎంపీడీఓ వెంకయ్యగౌడ్

శంకర్‌పల్లి: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్యగౌడ్ సూచించారు. శనివారం మండలంలోని జనవాడ గ్రామంలో ఇళ్ల పరిసరాలను, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గుంతలు ఏర్పడిన ప్రాంతాల్లో వెంటనే పూడ్చాలన్నారు. మురుగు నీరు ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌండర్ చల్లాలని ఆదేశించారు. వర్షాల వల్ల సీజన్ వ్యాధులు ప్రబలుతున్నాయని, జాగ్రత్తలు తీసుకోవాన్నారు. గ్రామాల్లోని ఖాళీ స్థలాలల్లో మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగభూషణం, గ్రామ కార్యదర్శి ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నందిగామ: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కొత్తూరు పీహెచ్‌సీ డాక్టర్ హరికిషన్ సూచించారు. కొత్తూరు మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనారోగ్యానికి గురయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వేడి చేసి చల్లార్చిన నీళ్లను తాగాలని, పరిశుభ్రమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన డాక్టర్లు రూన్సీ, మానస, ఎంపీహెచ్‌ఎస్ అనసూయ, ఏఎన్‌ఎం సులోచన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నందిగామ: కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వలో గురువారం రాత్రి అనుమానాస్పద స్థితిలో తీవ్ర గాయాలపాలైన హాజీ (34) మృతిచెందాడని ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన హాజీ తన నివాసం సమీపంలోని ఓ ఇంటి ఎదుట గురువారం రాత్రి తీవ్ర గాయాలతో పడి ఉండగా గమనించిన స్థానికులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న హాజీ శుక్రవారం రాత్రి మృతిచెందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని, కేసు దర్యాప్తులో ఉందని తెలిపారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

శంకర్‌పల్లి: విద్యుదాఘాతానికి గురై వివాహిత మృతి చెందిన ఘటన శనివారం మోకిల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. మోకిల లేబర్ కాలనీలో మధ్యప్రదేశ్ బాలఘట్ జిల్లాకు చెందిర ఉమేష్ నేవారే, తారా నేవారే(32) దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. తెల్లవారుజామున తారా సంపులో నీటిని తెచ్చుకునేందుకు వెళ్లింది. ఈదురు గాలులకు తెగిపడిన కరెంట్ వైర్‌ను చూసుకోకుండా తొక్కింది. దీంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ తెలిపారు.

అంత్యక్రియలకు వెళ్లివస్తూ.. అనంత లోకాలకు..



కృష్ణయ్య మృతదేహం

షాద్‌నగర్ రూరల్: అంత్యక్రియలకు వెళ్లి వస్తూ.. ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ శివారులో శనివారం జరిగింది. ఎస్ఐ దేవకి వివరాల ప్రకారం.. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కృష్ణయ్య(56) మండలంలోని వెలిజర్ల గ్రామానికి అంత్యక్రియలకు వెళ్లాడు. అనంతరం ద్విచక్ర వాహనంపై సొంత గ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో కృష్ణయ్య ప్రయాణిస్తున్న వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. కృష్ణయ్యను స్థానికులు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి బంధువు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

షాద్‌నగర్ రూరల్: డ్రైనేజీ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పట్టణ సమీపంలోని కీర్తి వెంచర్‌లోగల డ్రైనేజీ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి(58) మృతదేహం ఉన్నట్లుగా స్థానికులు గుర్తించారు. ఈ సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడికి సంబంధిచిన వివరాలు తెలిసినా వెంటనే సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ వెంకటేష్ కోరారు. కానిస్టేబుల్ మోహన్‌లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

ఆలయం పునర్నిర్మాణానికి విరాళం

నందిగామ: మండల పరిధిలోని పారిశ్రామిక వాడ సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయం పునః నిర్మాణానికి ఎంపీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్ రూ. 2 లక్షల 11 వేలు విరాళంగా అందజేశారు.